నత్తనడకన 'మార్కెట్' నిర్మాణం

- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్
- పర్యవేక్షణ చేయని అధికారులు



ఖలీల్‌వాడీలో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం

నిజామాబాద్‌నాగారం: నగరంలో సుమారు ఏడాది క్రితం గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. కానీ పనులు నత్తనడకన కొనసాగడంతోపాటు, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రజలు పనుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయినా పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.

రూ.7.2కోట్లతో పనులు ప్రారంభం..

నగరంలోని ఖలీల్‌వాడీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం రూ. 7.2కోట్లు నిధులు మంజూరీ చేసింది. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి ఏడాది గడుస్తున్నా ఇంకా పూర్తి కాలేదు. నిబంధనల ప్రకారం డిసెంబర్ చివరికల్లా పనులు పూర్తి కావాలి. ఇక్కడ జరుగుతున్న పనులు చూస్తుంటే మరో 3 నెలలు పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని రోజులపాటు కాంట్రాక్టర్ పనులు మధ్యలోనే ఆపేసి తనకు ఇష్టం ఉన్నప్పుడు పనులు చేయిస్తున్నారని అధికారులే బహిరంగంగా చెప్పడం గమనార్హం.

డస్ట్ ఎక్కువ.. సిమెంట్, ఇసుక తక్కువ..

మున్సిపాలిటీ నుంచి సదరు కాంట్రాక్టర్‌కు ఇప్పటికే రూ. 2కోట్ల చెక్కు కూడా ఇచ్చేశారు. అయినా పనుల్లో నత్తనడక సాగుతున్నాయి. పనులు పక్కాగా చేపట్టాల్సి ఉండగా కాంట్రాక్టర్ మాత్రం డస్ట్ ఎక్కువ సిమెంట్, ఇసుక తక్కువ కలిపి పనులు చేపడుతున్నారు. నిర్మాణం పూర్తి చేసిన దాంట్లో పగుళ్లు, మట్టి కనిపిస్తుంది. బిల్లులు చెల్లించిన పనులు అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తెలుసుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. అందుకే సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యాంగా పనులు చేపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకొని, త్వరగా పనులు పూర్తిచేయించాలని ప్రజలు కోరుతున్నారు.





నాసిరకంగా చేపట్టిన నిర్మాణ పనులు

పర్యవేక్షణ చేస్తున్నాం..

కాంట్రాక్టర్‌కు గతంలోనే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశాలు ఇచ్చాం. పర్యవేక్షణ చేస్తూనే ఉన్నాం. పనుల్లో ఆలస్యం జరుగుతుంది. మళ్లీ సీరియస్‌గా ఆదేశాలు ఇస్తాను. పనులు త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటా.

– నర్సింగ్‌రావు, మున్సిపల్ ఎస్‌ఈ, నిజామాబాద్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



రామడుగులో వేద పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి: పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని రామడుగు, దుబ్బాక గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. రామడుగు గ్రామంలో వేద పంథా విద్యాపీఠం, వేద విరాట్ గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రామాలయంలో యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దుబ్బాక చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లతో కలిసి కేక్‌ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో దొరల పరిపాలన అంతమై, అసలైన తెలంగాణ ఇప్పుడొచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దశలవారీగా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశామన్నారు. రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, ఇమ్మడి గోపి, ఆర్మూర్ బాలరాజ్, మనోహర్ రెడ్డి,భగవాన్ రెడ్డి,గంగారెడ్డి పాల్గొన్నారు.



దుబ్బాకలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



తిర్మన్‌పల్లిలో వినతులు స్వీకరిస్తున్న భూపతిరెడ్డి

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పర్యటించారు. దేవితండాలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఓ ఇల్లు దగ్ధం కాగా, బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, నిత్యావసర సరుకులు, నగదు అందించారు. అలాగే ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూస్తామన్నారు. అనంతరం తిర్మన్‌పల్లి, లోలం తదితర గ్రామాల్లో పర్యటించి, ఆలయాల్లో పూజలు నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాయకులు నవీన్‌గౌడ్, ఒడ్డె రాజు, ఎంద్రాల గంగారం, సుధాకర్, కర్సం మోహన్, చింతల కిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఎల్టీయూలో బీడీ కార్మికుల చేరిక



బీఎల్టీయూలో చేరిన బీడీ కార్మికులు

నిజామాబాద్ రూరల్(మోపాల్): మోపాల్ మండలం బోర్గం(పీ) గ్రామంలోని దేశాయి బీడీ కార్మికులు ఆదివారం తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం(బీఎల్‌టీయూ)లో చేరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు వారికి సంఘ కండువాలు కప్పి, బీఎల్‌టీయూలోకి ఆహ్వానించారు. అనంతరం బీడీ కార్మికులు సిద్ధిరాములు చేతుల మీదుగా సభ్యత్వ నమోదు చేసుకున్నారు. సిద్ధిరాములు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీడీ కార్మికుల సమస్యలపై బీఎల్‌టీయూ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హుసేన్, బీడీ కార్మికులు సావిత్రి, గంగమణి, లావణ్య, పద్మ, వినీల, భూలక్ష్మీ, రజిని, నందిని తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన నేతలు



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ బీజేపీ నాయకులు ఆదివారం కామారెడ్డిలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరు రాష్ట్రస్థాయి నేతలపై రమణారెడ్డి ఘన విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. నాయకులు రాకేష్, రమేష్, గంగదాసు, రంజిత్, నరేష్, అరుణ్ పాల్గొన్నారు.

చర్చీలో క్యారెల్స్ సండే

బోధన్‌టౌన్(బోధన్): క్రిస్మస్‌ను పురస్కరించుకొని పట్టణంలోని సీఎస్‌ఐ చర్చిలో క్యారెల్స్ సండేను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పా స్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ.. క్యారెల్స్ సండేలో భాగంగా చర్చి సభ్యులు ఇంటింటికీ వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతారని, క్యారెల్స్ పండుగ ఐదు రోజులపాటు కొనసాగుతుందన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- పెద్దవాగు నుంచి తరలింపు
- పట్టించుకోని అధికారులు

బాల్కొండ: నియోజకవర్గం పరిధిలోని పెద్దవాగు నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నది. రాత్రీపగలు తేడా లేకుండా వ్యాపారులు ఇసుకను తరలిస్తున్నారు. ఓవైపు వారి అక్రమ వ్యాపారం మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లుగా కొనసాగుతుండగా, మరోవైపు ప్రభుత్వ ఖజానాకు గండిపడుతున్నది. గతంలో ప్రభుత్వానికి డీడీ రూపంలో నగదు చెల్లిస్తే వే బిల్లుల ద్వారా ఇసుక తరలింపునకు వారంలో రెండు రోజులు అనుమతి ఇచ్చేవారు. ప్రస్తుతం అలాంటి నిబంధనలు ఏవీ లేకుండాపోయాయి. ఎవరికి నచ్చిన రీతిలో వారు ఇసుక దందా సాగిస్తున్నారు.

బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్, మోర్తాడ్, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా మండలాల మీదుగా పెద్ద వాగు ప్రవహిస్తోంది. ఇసుక అక్రమంగా తరలించే వ్యాపారులు ఒక మండలం పేరు చెప్పి మరో మండలంలో ఇసుకను తవ్వుతున్నారు. సెలవు రోజుల్లో మధ్యాహ్నం సమయంలో కూడా ఇసుకను తరలిస్తున్నారు.



ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

ట్రాక్టర్ ఇసుక రూ.6 వేలు

అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ట్రాక్టర్‌కు రూ.6వేల చొప్పున విక్రయిస్తున్నారు. అధికారులకు ఇచ్చే మామూళ్లను సైతం కలుపుకొని వసూలు చేస్తున్నారు. అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులకు తాము మామూళ్లు ఇస్తున్నామని ఇసుక వ్యాపారులు బహిరంగంగానే చెబుతుండడం గమ నార్హం. ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడంతోపాటు నిబంధనలకు మేరకు అనుమతలు ఇస్తే వినియోగదారులపై భారం తగ్గే అవకాశం ఉంది. ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



సిరికొండ: గోసంగి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆదివారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మల్లెల సాయి చరణ్, ప్రధాన కార్యదర్శిగా సుంకర పెల్లి సాయన్న, గౌరవ అధ్యక్షుడిగా సార్దన్ గంగ నర్సయ్య, ఉపాధ్యక్షులుగా అంకమొల్ల మోహన్, బెక్కం బాలయ్య, కోశాధికారిగా సార్దన్ ధర్మపురి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుక్కు భాస్కర్, అంకమొల్ల శంకర్ అధికార ప్రతినిధిగా కదాసి రాఘవులు, ప్రచార కార్యదర్శిగా సార్దన్ సదానంద్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ.. తనను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న గోసంగి కుల సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు. గోసంగి హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు.

క్లుప్తంగా

పేదలకు విద్య, వైద్యం అందాలి



భీమ్‌గల్: పేదలకు ప్రభుత్వం విద్య, వైద్యం అందించాలని సీపీఐ ఎంఎల్, ప్రజాపంథా రాష్ట్ర సభ్యుడు వి.ప్రభాకర్ అన్నారు. సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని తాళ్ల పల్లి, గంగరాయి గ్రామాల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించగ, ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజన తండాల్లో వైద్యం అందక పేదలు ఇబ్బందులకు గురవుతున్నారని, ధనిక వర్గాలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు పేదలకు విద్యం, వైద్యం అందకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవారాం, మండల కార్యదర్శి రాజేశ్వర్, అపర్ణ ఆస్పత్రి సీనియర్ వైద్యుడు ప్రకాశ్, యూత్‌సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

స్వర్గయాత్ర రథం వితరణ



కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్ గ్రామానికి పూర్వ విద్యార్థులు (2003 – 04) [illegible]

నేడు బోధన్‌కు ఎమ్మెల్యే రాక

[illegible] వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు, రవి గార్డెన్‌లో స్వాగత కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

శివాజీ విగ్రహావిష్కరణ..

[illegible] కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

[illegible] నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యే[illegible] తెలిపారు. అలాగేస్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో ఊరే[illegible]

ఆదిమల్లన్న స్వామికి గంగస్నానం

[illegible] ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ఆది[illegible] స్వామిని, రథాన్ని డప్పువాయిద్యాలతో సోమవారం మల్లన్నగుట్టకు తీసుకెళ్తారు. [illegible]

ఘనంగా పెన్షనర్స్ డే



బోధన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ శాఖ అధ్వర్యంలో [illegible] పెన్షనర్స్ భవన్‌లో [illegible] ఘనంగా నిర్వహించారు. [illegible] కిరణ్ కుమార్, తహ [illegible]

ఆధ్యాత్మికం

వైభవంగా శ్రీవారి కల్యాణం



నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో ఆదివారం శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ జాలిగాం గోపాల్, ఈవో వేణు ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చకులు నాగభూషణం, నాగరాజాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ అంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ వార్షికోత్సవాలు



డిచ్‌పల్లి(మోపాల్): మోపాల్ మండలం బోర్గాం (పి) గ్రామంలోని శ్రీవల్లి దేవసేనా సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 8వ వార్షికోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ శాశ్వత అధ్యక్షుడి ఇంటి నుంచి స్వామి వారికి నూతన పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం స్వామివారికి మహాకుంబాభిషేకం (గంగాజలంతో), పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తర్వాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఘనంగా అగ్గి మల్లన్న జాతర

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్‌లో శ్రీ అగ్గి మల్లన్న జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా మల్లన్న స్వామి పందిరి, పల్లకీసేవ కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ సంఘం సేవా సమితి, వీడీసీ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. సర్పంచ్ గోర్త పద్మ, ఉపసర్పంచ్ గోర్త రాజేందర్, యాదవ సంఘ ప్రతినిధులు నందు యాదవ్, రాజుయాదవ్, భక్తులు పాల్గొన్నారు.



అర్గుల్‌లో పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన మిట్టాపల్లి విద్యార్థులు



ధర్మారం విద్యార్థినులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): రాష్ట్ర స్థాయి 67వ స్కూల్ గేమ్స్ బేస్‌బాల్ బాలురు, బాలికల అండర్– 17 పోటీలకు మండలంలోని మిట్టాపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు, ధర్మారం(బి)సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో ఆదివారం ఎంపికై న క్రీడాకారులను అధ్యాపకులు అభినందించారు. మిట్టాపల్లి నుంచి బాలుర విభాగంలో రాథోడ్ మురళి, కొమిరె విష్ణు, బాలికల విభాగంలో కొమిరె గంగాజమున, గాండ్ల రసజ్ఞ ఎంపికయ్యారని హెచ్‌ఎం సుశీల్‌కుమార్, పీఈటీ గంగామోహన్ తెలిపారు. అలాగే ధర్మారం నుంచి విద్యార్థినులు నక్షత్ర, శరణ్య ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సంగీత, ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి తెలిపారు. ఈనెల 16నుంచి 18 వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరుగుతున్న 67వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు పాల్గొంటారని వారు తెలిపారు.

రైతుబంధులో జరిగిన దోపిడీపై విచారణ జరపాలి

ఖలీల్‌వాడి: రైతుబంధు పేరుతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన దోపిడీపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సొమ్ము కాజేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల నుంచి రికవరీ చేయాలన్నారు. ప్రజల సొమ్మును ప్రజలకు అందించాలని కోరారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	35
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,750	వెండి (కిలో)	76,800
22 క్యారెట్స్	57,870		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-2: యానిమల్(తెలుగు)-12.00; యానిమల్ (హిందీ)-3.45, 10.30; పిండం(తెలుగు) 7.30
- స్క్రీన్-3: పిండం(తెలుగు) 10.30, 4.30; పిండం(తెలుగు)-4.30; హాయ్ నాన్న- 1.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: యానిమల్(తెలుగు)-11.05, 6.20; హాయ్ నాన్న (తెలుగు)-3.05, 10.20
- స్క్రీన్-2: యానిమల్(హిందీ)-10.00,6.00, 10.00; యానిమల్(తెలుగు)-2.00
- స్క్రీన్-3: తికమకతండా (తెలుగు)-1.10; సామ్ బహదూర్ (ఇంగ్లీష్)- 3.40; ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)-6.50; పిండం(తెలుగు)-10.10
- స్క్రీన్-4: చే లాంగ్‌లైవ్(తెలుగు)-11.05; శాంతల(తెలుగు)-1.55; జోరుగా హుషారుగా (తెలుగు)- 4.20; కలశ (తెలుగు)-10.30

దేవి: హాయ్ నాన్న(తెలుగు)

నటరాజ్: యానిమల్(హిందీ)

లలితామహల్: యానిమల్(తెలుగు)

విజయ్: ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)